నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఐనవోలు, జూన్ 9: ట్రీకటింగ్‌లో భాగంగా గర్మిళపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఉడుతగూడెం, గర్మిళపల్లిలోని ఏజీఎల్స్‌కు సోమవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఐనవోలు ఏఈ పద్మ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్

ఖిలావరంగల్, జూన్ 9: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో కొన్ని నెలలుగా గ్రీవెన్స్ నిర్వహించలేదని, జిల్లా ప్రజలు నేడు జరిగే గ్రీవెన్స్‌ను వినియోగించుకోవాలని కోరారు.

బల్దియాలో..

వరంగల్ : వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరుణంలో యథావిధిగా ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని ఆమె పేర్కొన్నారు.

'ఇంగ్లీష్ ప్రయోగ పరీక్షకు తప్పక హాజరు కావాలి'

గిర్మాజీపేట, జూన్ 9: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు కొనసాగింపుగా గత వార్షిక పరీక్షల్లో ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ ప్రయోగ పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులు వారి కళాశాలలో సోమవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ఇంగ్లీష్ ప్రయోగ పరీక్షకు తప్పకుండా హాజరు కావాలని డీఐఈవో కాక మాధవ రావు ఒక ప్రకటనలో సూచించారు. దీంతో పాటు మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పర్యావరణ విద్య, బుధవారం నైతికత, మానవ విలువలు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల్లో అనుత్తీర్ణులైన వారికి ఇంటర్ బోర్డు ఉత్తీర్ణత ధ్రువ పత్రాన్ని జారీ చేయనుందని డీఐఈవో వెల్లడించారు.

కేయూ మెస్‌లో విద్యార్థుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, జూన్ 9 : కాకతీయ యూనివర్సిటీ హాస్టల్‌లో తమకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. హాస్టల్ మెస్‌లో ఖాళీ గిన్నెలతో యూనివర్సిటీ రిజిస్ట్రార్, హాస్టల్ డైరెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హాస్టల్‌లో ఉండే సగం మంది విద్యార్థులు మాత్రమే భోజనం చేయగా, మిగిలిన విద్యార్థులను పస్తులు ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Experience (M&F) Local & Kerala Teachers for Primary Hindi, English higher section Hindi Good Salary for fluent English, ELOHIM SCHOOL, Kommala, Wgl. 9390112329, 7702026999.
NTW-318919

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

ముగిసిన గ్రూప్-1 పరీక్ష

- హనుమకొండలో 17,834, వరంగల్‌లో 6,622 మంది హాజరు
- సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య
- నిమిషం ఆలస్యంతో వెనుదిరిగిన పలువురు అభ్యర్థులు

హనుమకొండ, జూన్ 9 : జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 22,665 మంది అభ్యర్థుల కోసం జిల్లా కేంద్రంలో 45 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన గ్రూప్ -1 పరీక్షకు 17,834 మంది హాజరు కాగా, 4,831 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 78.69 శాతం మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. అరుణోదయ డిగ్రీ కాలేజీ, కాకతీయ మహిళా కళాశాల, వడ్డేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లను కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పరీక్ష నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేంద్రాల్లో అభ్యర్థులకు కల్పించిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వరంగల్ జిల్లాలో..

ఖిలావరంగల్ : వరంగల్ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 9092 మందికి 6622 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. నిమిషం నిబంధనను పకడ్బందీగా అమలు చేశారు. బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలకు ఇద్దరు మహిళలు, గిర్మాజిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సెంటర్‌కు ఓ మహిళ నిమిషం ఆలస్యంగా చేరుకోవడంతో అనుమతించలేదు. దీంతో వారు కన్నీటి పర్యంతమై వెనుదిరిగారు. కాగా, వరంగల్‌లోని ఫాదర్ కొలంబో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లోని పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పీ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా సీసీ టీవీల పనితీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

హనుమకొండ : పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఖిలావరంగల్ : అభ్యర్థి బయోమెట్రిక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సీపీ..

సుబేదారి : గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు. వరంగల్ ఏవీవీ కళాశాల, కాజీపేట సెయింట్ గ్రాబ్రియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించి, పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు.

ఏవీవీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీపీ

గొర్రెల దొంగకు జరిమానా?

నల్లబెల్లి, జూన్ 9: గొర్రెలను అపహరించి విక్రయిస్తున్న దొంగకు పెద్దమనుషులు జరిమానా విధించిన ఘటన మండలంలో వెలుగుచూసింది. నారక్కపేట గ్రామానికి చెందిన ఓ గిరిజన మహిళ తన గొర్రెలను మేపేందుకు అదే గ్రామానికి చెందిన గొర్రెలకాపరి పత్తిపాక ఓదెలుకు అప్పగించింది. ఈ క్రమంలో ఓదెలు మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి గొర్రెల మంద నుంచి ఆ మహిళకు చెందిన గొర్రెను తీసుకెళ్లి సంతలో విక్రయించారు. పది రోజుల క్రితం తన గొర్రెపిల్ల కావాలని ఆమె అడుగగా.. మంద లోనుంచి తప్పిపోయిందని ఓదెలు తెలిపాడు. ఈ క్రమంలో డబ్బుల పంపకాల్లో విభేదాలు రావడంతో గొర్రెను అమ్ముకున్న విషయం బయటపడింది. దీంతో బాధితురాలు పెద్ద మనుషులను ఆశ్రయించింది. గొర్రెను అమ్ముకున్న వ్యక్తికి రూ. 16 వేల జరిమానా విధించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. ఇదే గ్రామంలో మరికొంత మంది గొర్రెలు కూడా అపహరణకు గురైనట్లు తెలిసింది.

వరద నీరు నిల్వకుండా ప్రణాళికలు రూపొందించాలి

- గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే
- మాన్‌సూన్ ప్రిపరేషన్‌పై పవర్‌పాయింట్ ప్రజంటేషన్

వరంగల్, జూన్ 9 : వర్షాకాలంలో వరద నీరు రోడ్లపై నిలువకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. స్మార్ట్‌సిటీ పథకంలో ఇప్పటి వరకు చేపట్టని పనులు, అసంపూర్తిగా ఉన్న పనులకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ముంపు నివారణ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. భారీ వర్షాలు కురిసే క్రమంలో నీటి ప్రవాహ స్థితిగతులు, నగరంలోని నాలుగు ప్రధాన నాళాలు, భద్రకాళీ చెరువులోకి వరద నీరు వెళ్లే విధానాన్ని కమిషనర్‌కు వివరించారు. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. గతంలో రూ. 158 కోట్లతో ప్రతిపాదలు చేశామని అధికారులు తెలిపారు. టెండర్ దశలో పనులు ఉన్నాయన్నారు. సర్‌ప్లస్ వాటర్‌ను తొలగించేందుకు తగ్గ ప్రణాళికలు చేయాలని కమిషనర్ ఇంజనీర్లను ఆదేశించారు. టీయూఎఫ్ఐడీసీలో ధీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా రూ.250 కోట్లతో ఇరిగేషన్ శాఖ ద్వారా ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని అధికారులు కమిషనర్‌కు సూచించారు. నగరంలోని బంధం చెరువు ప్రాంతంలో ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా గతంలో సామర్థ్యం మేరకు కల్వర్టుల నిర్మాణం చేపట్టక పోవడం వల్ల హనుమకొండ ప్రాంతంలోని పలు కాలనీలు జలమయం అవుతున్నాయని చెప్పారు. వాటి స్థాయిని పెంచితే ముంపు నివారణ సాధ్యమవుతుందని సూచించారు. అంబేద్కర్ భవన్ ప్రాంతంలో డ్రైనేజీలు ఇరుకుగా ఉండడం వల్ల పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కమిషనర్‌కు వివరించారు. వర్షాకాలంలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు మునగకుండా కచ్చా కాలువలు తవ్వాలని సూచించారు. నీరు నిలిస్తే సెక్షన్ జెట్ యంత్రాల ద్వారా నీటిని తొలగించాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్, సారంగం, రవికిరణ్, ఎస్ఎఫ్‌వో దయానంద్ పాల్గొన్నారు.

వరద ముంపు నివారణపై మ్యాపును పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

గొంతు కోసి ఆపై.. పట్టాలపై వేసి..

కాజీపేటలో వ్యక్తి దారుణ హత్య...

కాజీపేట, జూన్ 9 : వడ్డేపల్లి చెరువు సమీపంలో ఓ వ్యక్తిని గొంతు కోసి ఆపై.. మృతదేహాన్ని రైలు పట్టాలపై వేశారు. కాజీపేట జీఆర్పీ ఎస్సై మోహినుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్- కోమటిపల్లి రైల్వే స్టేషన్ల మధ్యలో పట్టాలపై మృతదేహం ఉన్నట్లు శనివారం అర్ధరాత్రి తర్వాతత రైల్వే అధికారుల నుంచి సమాచారం వచ్చింది. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామని, సుమారు 40-45 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తిని గొంతు కోసి పట్టాలపై వేశారన్నారు. జీఆర్పీలో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేశామన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, అతడి ఎడమ చేతిపై చెట్టు బొమ్మతో పచ్చబొట్టు ఉందన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచామన్నారు. ఎవరైనా సంబంధికులుంటే కాజీపేట జీఆర్పీ స్టేషన్ లేదా 8712658609లో సంప్రదించాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నెక్కొండ, జూన్ 9: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. నెక్కొండలోని ఎస్టీ కాలనీలో తురక వెంకటేశ్వర్లు అనే తాపీమేస్త్రీ వద్ద ఎండీ మీరా(45), ఆమె భర్త అరాఫత్ అలీ కొంతకాలంగా సుతారి పని చేస్తున్నారు. శనివారం రాత్రి భార్యాభర్తలు భవనంపై నిద్రించారు. రాత్రి వేళ ఇద్దరి మధ్య చిన్న గొడవ జరుగగా.. వెంకటేశ్వర్లుతోపాటు కూలీలు వచ్చి వారికి సర్దిచెప్పి వెళ్లారు. ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో వెంకటేశ్వర్లు భార్య లక్ష్మీదేవి భవనంపైకి వెళ్లి నిద్రలేపే ప్రయత్నం చేయగా.. మీరా మృతి చెంది ఉంది. ఆమె భర్త అక్కడ కనిపించలేదు. మృతురాలి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, తాపీమేస్త్రీ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సీఐ చంద్రమోహన్ ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

గుట్కాలు తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

ఖిలావరంగల్, జూన్ 9: నిషేధిత గుట్కాలు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. కరీమాబాద్‌కు చెందిన పాపరబోయిన విజయ్‌కుమార్, రామన్నపేటకు చెందిన బొల్లం వంశీకృష్ణ గుట్కాలను వాహనంలో తరలిస్తున్నారు. ఏకశిలనగర్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా వాహనంలో రూ.5లక్షల విలువైన గుట్కాలు లభించాయని సీఐ మల్లయ్య తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసినట్లు చెప్పారు.

మృతదేహం గుర్తింపు

అలాగే, వరంగల్ మినీ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలోని రైలు పట్టాలపై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపడుతున్నారు.

పెద్దమ్మ ఆలయంలో చోరీ

కమలాపూర్, జూన్ 9 : మండలంలోని అంబాల గ్రామ శివారులోని పెద్దమ్మతల్లి ఆలయంలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామ శివారులోని వాగు ఒడ్డున కమలాపూర్-హనుమకొండ ప్రధాన రహదారి వెంట ఇటీవల పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మించారు. ఐదు రోజులపాటు ముదిరాజ్ కులస్తులు ఉత్సవాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి కట్నకానుకలు సమర్పించారు. కాగా, కొందరు దుండగులు అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడి అమ్మవారి ముక్కుపుడక, పుస్తెలు, చంద్రహారం, హుండీ ఎత్తుకెళ్లారు. సుమారు లక్ష విలువ చేసే బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు చోరీ అయినట్లు తెలిపారు. చోరీ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. హుండీని గూడూరు గ్రామశివారులో వదిలేశారు. విషయం తెలుసుకున్న సీఐ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు ఘటనా స్థలానికి చేరుకుని ఆలయంలోని వస్తువులను పరిశీలించారు. క్లూస్ టీంతో ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. విచారణ వేగవంతం చేసినట్లు సీఐ వెల్లడించారు.

నేరెళ్ల వాగు నుంచి ఇసుక అక్రమ తరలింపు

కమలాపూర్, జూన్ 9: మండలంలోని నేరెళ్ల వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పదిరోజులుగా వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారని అధికారులకు సమాచారం ఇచ్చినా అటువైపు వెళ్లడం లేదు. గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు ఎక్స్‌కవేటర్‌తో ఇసుకను తీస్తూ హనుమకొండకు తరలిస్తున్నారు. ఇసుక అక్రమ తరలింపుతో భూగర్భ జలాలు అడుగంటి పోవడమే కాకుండా రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాటర్ ప్లాంట్‌ను తెరిపించరూ..

ఐనవోలు, జూన్ 9: పంథిని గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ ఆరు నెలలుగా నిరుపయోగంగా మారింది. ఉపయోగంలోకి తేవాలని కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారని, గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్

పైపులైన్‌కు లీకేజీ.. తాగునీరు వృథా

నర్సంపేటరూరల్, జూన్ 9: మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు వృథాగా పోతున్నది. నర్సంపేట పట్టణం సర్వాపురం శివారు నర్సంపేట-మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కన ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ ఆదివారం పగిలింది. ప్రెషర్‌తో తాగునీరు పెద్ద ఎత్తున వృథాగా పోతున్నది. అయినా అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వృథాగా పోతున్న తాగునీరు

జేఈఈలో ఆర్టీసీ డ్రైవర్ కుమారుడి ప్రతిభ

నర్సంపేట రూరల్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆర్టీసీ డ్రైవర్ కుమారుడు ప్రతిభ కనబర్చాడు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ నూనావత్ కిషన్ రెండో కుమారుడు మహేశ్ ఆలిండియా 395 ర్యాంక్ సాధించాడు. నర్సంపేట మండలం భోజ్యానాయక్‌తండాకు చెందిన కిషన్ ప్రథమ కుమారుడు లోకేశ్ ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్న కిషన్‌తోపాటు మహేశ్‌ను గ్రామస్తులు, నర్సంపేట ఆర్టీసీ డిపో ఉద్యోగులు అభినందించారు.

మహేశ్

ప్రజల ప్రాణాలతో చెలగాటం

- అనుమతి లేకుండా తినుబండారాల వ్యాపారం
- పక్క రాష్ట్రాల నుంచి బిగుమతి చేసి నిల్వలు

చెన్నారావుపేట, జూన్ 9: కొందరు వ్యక్తులు మండలకేంద్రంలో అనుమతి లేకుండా తినుబండారాల వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పాతముగ్దుంపురంలోని ఓ ఇంట్లో ఇతర రాష్ట్రాల నుంచి లారీల్లో అప్పడాలు, పాపడాలు, గొట్టాలు వంటి నాసిరకం తినుబండారాలను ఎలాంటి అనుమతి లేకుండా దిగుమతి చేస్తూ నిల్వ చేస్తున్నారు. వాటిని గుట్టుచప్పుడు కాకుండా చుట్టు పక్కల గ్రామాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిల్వ చేస్తున్న ఇంటికి కనీసం గ్రామ పంచాయతీ అనుమతి, ట్రేడ్ లైసెన్స్ లేకపోవడం అనేక సందేహాలకు తావిస్తోంది. మూడు నాలుగు గదుల్లో నాసిరకం తినుబండారాలను రోజుల తరబడి నిల్వ ఉంచడంతో పాడైపోయే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. వీరు నిల్వ చేస్తున్న ఇంటికి ఎలాంటి రక్షణ లేదని పేర్కొంటున్నారు. ఈ విషయమై కార్యదర్శిని వివరణ కోరగా.. గ్రామ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేదని, తినుబండారాల వ్యాపారాలకు అనుమతి ఇవ్వలేదన్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారి కృష్ణమూర్తిని సంప్రదించగా.. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓపెన్ చేసి ఉన్న పాపడాల బస్తాలు

కాలం చెల్లిన వాహనాలు లక్షన్నరపైనే

- 15 ఏళ్ల పాత వాహనానికి ఫిట్‌నెస్ తప్పనిసరి
- ఈ వాహనాలతో నగరంలో పెరుగుతున్న కాలుష్యం
- పట్టించుకోని రవాణా శాఖ అధికారులు

వరంగల్, జూన్ 9 : కాలం చెల్లిన వాహనాలు యథేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నా రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. 15 ఏళ్లు నిండిన వాహనాల ఫిట్‌నెస్ తప్పనిసరిగా పరిశీలించాలి. వాహనం మంచి కండీషన్‌లో ఉంటే మరో 5 ఏళ్లకు ఫిట్‌నెస్ ఇవ్వాలి. కండీషన్ లేకుంటే వాహనానికి ఖండం సర్టిఫికేషన్ చేయాలి. కాగా, ఆర్టీఏ అధికారులు కాలం చెల్లిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేసిన దాఖలాలు లేవు. రిజిస్ట్రేషన్ చేసి 15 ఏళ్లు నిండిన ప్రతి వాహహనదారుడికి నోటీసులు పంపించాల్సిన అధికారులు దృష్టిసారించడం లేదు. 15 ఏళ్లు నిండిన మోటర్ సైకిళ్లు హనుమకొండ జిల్లాలో లక్షన్నరపైనే ఉన్నాయి. 10 వేలలోపు ఆటోలు, కార్లు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా ఖండం దశలో ఉంటాయని ఆర్టీఏ అధికారుల అంచనా. లక్షన్నరకు పైగా ఉన్న 15 ఏళ్లు నిండిన వాహనాల్లో ఇప్పటి వరకు ఏ ఒక్క వాహనం ఫిట్‌నెస్‌కు రాలేదంటే ఆర్టీఏ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. నేషనల్ పర్మిట్ ఉన్నా భారీ వాహనాలు, స్కూల్ బస్సుల కండిషన్‌ను ప్రతి ఏడాది తప్పనిసరిగా పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంది. అయితే వాటిని సైతం ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. కాలం చెల్లిన వాహనాలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. వీటిలో ముఖ్యంగా ఆటోలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి.

నోటీసులపై దృష్టి పెట్టాలి..

నిబంధనల ప్రకారం 15 ఏళ్లు నిండిన ప్రతి వాహనాన్ని పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలి. అయితే జిల్లా వ్యాప్తంగా సుమారు 55 రకాల వాహనాలు 15 ఏళ్ల దాటినవి ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో స్కూల్, ప్రైవేట్ బస్సులు లాంటి వాహనాలు మాత్రమే ఫిట్‌నెస్‌కు వస్తున్నాయి. లక్షన్నరకుపైగా ఉన్న మోటర్ సైకిళ్లు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు మళ్లీ ఫిట్‌నెస్‌కు రావడం లేదు. ఇలాంటి వాహనాలు రోడ్లపై తిరగడంతో కాలుష్యం పెరిగిపోతోంది. 15 ఏళ్లు దాటిన వాహనాల యజమానులకు నోటీసులు జారీ చేయాల్సిన అవసరం ఉంది.

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న నేరెళ్ల శోభా వేణుమాధవ్

రాష్ట్రస్థాయి నాటక పోటీలు ప్రారంభం

వరంగల్, జూన్ 9 : నాటక రంగాన్ని సమాజం ప్రోత్సహించాలని నేరెళ్ల శోభావేణుమాధవ్ అన్నారు. ఆదివారం పోతన విజ్ఞాన పీఠంలో 15వ ఉభయ తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి నాటక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నాటక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలి నాటకంగా వెలిగలేరు థియేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 'రాత' నాటికను ప్రదర్శించారు. రెండో నాటికగా ఉషోదయ కళానికేతన్ గుంటూరు ఆధ్వర్యంలో 'ప్రక్షాళన' నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఈగ మల్లేశం, డాక్టర్ బండారు ఉమామహేశ్వర్‌రావు, వసం లక్ష్మీకాంతా రావు, జీవీ బాబు, కాజీపేట తిరుమలయ్య పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు

'సమస్యలను పరిష్కరించుకుందాం'

కరీమాబాద్, జూన్ 9: రాష్ట్రంలోని బార్ అండ్ రెస్టారెంట్ల సమస్యలను కలిసికట్టుగా పరిష్కరించుకుందామని బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌గౌడ్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం వరంగల్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు తెలియజేసిన సమస్యలను కమిషనర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. జిల్లా బార్ అండ్ రెస్టారెంట్స్ యజమానులు సభ్యత్వం తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో అసోసియేన్ సభ్యులు విజయ్‌కుమార్‌గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్తా, రాజుగౌడ్, వీరగోని నిరంజన్‌గౌడ్, బాలరాజ్ గౌడ్, ఆడెపు రవీందర్, మండ వెంకన్న గౌడ్, సూరజ్‌గౌడ్, ఎంబాడి రవీందర్, సభ్యులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ : ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కాశీబుగ్గ